మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 13 జనవరి 2024 పేజీలు 8

# పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ జి రవి నాయక్




**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రెవెన్యూకు సంబంధించి వివిధ పథకాల కింద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయం నుండి తహసిల్దారులు, రెవెన్యూ అధికారులతో రెవిన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. పంపిణీ చేయాల్సిన కల్యాణ లక్మి చెక్కులన్నింటిని శాసన సభ్యుల ద్వారా పంపిణీ చేయించాలని చెప్పారు. ఆదాయం, కుల ధ్రువపత్రాల దరఖాస్తులు తహసిల్దార్‌ల వద్ద 570 వరకు పెండింగ్ ఉన్నట్లు ఆన్లైన్లో సమాచారం ఉందని, వాటన్నిటిని వచ్చే వారం నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణి,రెగ్యులర్ ప్రజావాణిలో ఉన్న దరఖాస్తులను సైతం జాప్యం లేకుండా పరిష్కరించాలని, ముఖ్యంగా సీఎం ప్రజావాణికి సంబంధించి పంపించే సమాధానాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ పూర్తిగా పరిశీలించిన తర్వాత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని చెప్పారు. ధరణిలో ఆయా అంశాలలో తహసిల్దారులు ఎప్పటికప్పుడు పరిష్కారం బాగా చేస్తున్నప్పటికీ, డిసెంబర్ తర్వాత వచ్చిన అన్ని దరఖాస్తులను మంగళవారంలోగా పరిష్కరించాలని, పెండింగ్ మ్యుటిషన్లు మాత్రం నూటికి నూరు శాతం క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే పరిష్కరించాలని ఆదేశించారు.వచ్చేవారం నాటికి పెండింగ్ సక్సెసన్లు అన్ని పూర్తి చేయాలని ,జీఎల్ఎంలో 273 దరఖాస్తులు ఉన్నాయని, వాటిని వచ్చే వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ- ఆఫీస్ ద్వారా వీలైనంత ఎక్కువ ఫైళ్ళు జనరేట్ అయ్యేలా చూడాలని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల ఉత్తర్వులు కాపీలను తక్షణమే ఇవ్వాలని, అలాగే పట్టా జిరాక్స్ లు ఉన్నచోట జిరాక్సు సమర్పించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఫిర్యాదులకు సంబంధించిన నివేదిక తక్షణం పంపించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి నవంబర్ 1 నుండి ఇప్పటివరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో సుమారు పదివేల వరకు వివిధ ఫారమ్స్ పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని, ఈ అంశంపై వచ్చే మంగళవారం ప్రత్యేకించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా పాలన సందర్భంగా అన్ని మండలాలలో సేకరించిన అప్లికేషన్ల డేటా ఎంట్రీ పూర్తి అయిందని, తహసిల్దారులు దరఖాస్తులన్నింటిని భద్రంగా వారి స్వాధీనంలో ఉంచుకోవాలని చెప్పారు. స్థానిక

మిగతా 2లో

# కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్

## చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం లోని పలు గ్రామాలకు చెందిన మహిళలకు శుక్రవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఎల్‌ఓసీ చెక్కులను అందజేశారు. ముందుగా పెద్దమందడి తహసిల్దార్ కార్యాలయం దగ్గర స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయన నివాళర్పించారు. మండలంలోని మోజర్ల గ్రామానికి చెందిన రవీందర్‌రెడ్డి గతకొంతకాలంగా నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. హైదరాబాద్ పంజాగుట్టలోని

మిగతా 2లో

# చెరువుల ఆక్రమణలను గుర్తించాలి

## సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న చెరువులు ఆక్రమణకు గురయ్యాయని వాటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి తో పని చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. శుక్రవారం రాజాపూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను పూర్థిస్తాయిలో అమలయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యేను ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఆయా గ్రామాల్లో వెలసిన వెంచర్ల లో 10% భూమిలో బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ప్రతి అధికారి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి తప్పని సరిగా హాజరుకావాలని హాజరుకాని అధికారులపై కలెక్టర్కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో లక్ష్మీదేవి కి సూచించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో కాలుష్యం వెదజల్లుతున్న

మిగతా 2లో

# హడలెత్తిస్తున్న వరుస దొంగతనాలు

- దొంగలకు గుడులే టార్గెట్
- ఒక్కకేసు కూడా ఛేదించని పోలీసులు

**చిన్నంబావి మెజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని దేవాలయాలలో రోజుకో దొంగతనం జరుగుతూనే ఉన్నాయి దేవాలయాలను టార్గెట్ పెట్టుకొని దొంగతనాలు చేస్తున్నారు నిన్న రాత్రి వెంకటాంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో గల హుండీని బద్దలు కొట్టి సుమారు రెండు లక్షరూపాయలు నగదు చోరీ జరిగిందని గ్రామస్థుల సమాచారం. వరుసదొంగతనాలు జరుగుతున్నాడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు వరుస దొంగతనాలు జరుగుతున్న పోలిసులు ఒక్కకేసు కూడా చేదించకపోవటంతో విమర్శలు వెలువెత్తుతున్నాయి 20 రోజుల వ్యవధిలోనే ఐదు దొంగతనాలు జరిగాయి.



**గుడులే టార్గెట్ :** 20 రోజుల క్రితం బెక్కెం మఠం రామలివేశ్వర స్వామి గుడిలో లక్ష రూపాయలు విలువ చేసే వెండి కిరీటం, ధగడపల్లి గ్రామంలో రామాలయం గుడిలో మూడు వెండి కిరీటాలు ఒక శఠగోపురం ఎనిమిది మసాలా బంగారు పుస్తెలు చోరీ, గూడెం గ్రామంలో గలా రామాలయంలో దాదాపు తొల్లం బంగారు పట్టపగలే దొంగలు తమ చేతివాటం చూపించారు. విచిత్రంగా మండలంలోని పోలిస్ స్టేషన్ పరిధిలోనే ఒక రైతు నింపి పెట్టిన 40 బస్తాల వద్ల దొంగతనం ఈ రోజు వెంకటాంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలో ఇలా అతి కొద్దికాలంలోనే ఈ దొంగతనాలు జరిగాయి.

**ఒక్క కేసు ఛేదించలే :** గత 20 రోజుల నుంచి వరుసగా గుడులను టార్గెట్ చేసి లూటీ చేస్తున్న దొంగలను ఇప్పటివరకు

మిగతా 2లో

# ప్రభుత్వాలు మారినా.. అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే 300 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం
- ఈ ఏడాది మెడికల్ కాలేజీలో తరగతులు ప్రారంభం
- వినతిపత్రం ఇచ్చిన 3 రోజుల్లోపే స్పందించి ప్రిన్సిపాల్ ని నియమించిన ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి గద్వాల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు మారినా.. అభివృద్ధి నిరంతర ప్రక్రియని.. త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 300 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం చేస్తారని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు

మిగతా 2లో

## దరఖాస్తులను పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, సర్వే ల్యాండ్ రికార్డుల ఏ డి కిషన్ రావ్,హౌసింగ్ ఈ ఈ వైద్యం భాస్కర్,కలెక్టరేట్ విభాగాల అధిపతులు, అన్ని మండలాల తహశీల్దారులు,డి టి లు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## చెరువుల ఆక్రమణలను గుర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)



పరిశ్రమలనుత్వరలోనే సందర్శిస్తానని.. కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలపైన చర్యలు తీసుకుంటానని అన్నారు. అంతకుముందు కల్లేపల్లి గ్రామంలో ఇప్పులపల్లి జగనాథ్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆయన పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఈద్గాన్ పల్లి గ్రామంలో స్వామి వివేకానంద 161 వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీదేవి, తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)



నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని వైద్యులు నిర్ధారించారు. దాంతో వైద్య ఖర్చులకోసం ఎల్ఓసీ చెక్కును మంజూరు చేయించారు.బాధితుడు రవీందర్ రెడ్డి భార్య చంద్రకళ, కుమారుడు నరేందర్ రెడ్డిలకు 2లక్షల 50 వేల చెక్కును ఎమ్మెల్యే మేఘారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, నాయకులు రామకృష్ణారెడ్డి, పుట్టమోని నారాయణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హడలెత్తిస్తున్న వరుస దొంగతనాలు

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క కేసునుకూడా పోలిసులు ఛేదించలేదు గుడులలో చోరీ జరుగుతున్న పోలిసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి పోలిసుల నిర్లక్ష్యం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏఎస్సై జయన్న వివరణ కోరగా దొంగతనలపై కేసులు నమోదు చేసి క్లూస్ టీమ్ ని పిలిపించి ఫింగర్ ప్రింట్స్ తీసుకున్నాం అని దొంగతనాలు జరగకుండా నిఘా పెడుతున్నామని తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, కేసు నమోదు : ఎస్సై ఆర్. శేఖర్





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పల్లమర్రి ముచ్చింతల గ్రామాల సమీపంలోని ఊక చెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై ఆర్ శేఖర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పల్లమర్రి గ్రామ సమీపంలో గల ఊక చెట్టు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గుగ్గిళ్ళ కుమార్, భోగాల రవికుమార్ లకు చెందిన రెండు ట్రాక్టర్లు అదేవిధంగా ముచ్చింతల గ్రామ సమీపంలోని ఊక చెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రవి కి చెందిన ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మూడు ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కోడిపందాలు స్థావరంపై దాడి మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో రహస్యంగా కోడి పందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీసు బృందంతో దాడి చేయగా అల్లిపూర్ కు చెందిన బొయ శేఖర్, వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గోపన్నపేట కు చెందిన కురువ శివుని లను అదుపులోకి తీసుకొని, రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. కోడిపందాలను ఆడిన పై వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వాలు మారినా.. అభివృద్ధి నిరంతర ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలోని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు సహకారంతో జోగులాంబ గద్వాల జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు కావడం జరిగిందన్నారు. నాడు జోగులాంబ గద్వాల జిల్లాకు వంద మంది ఎంబిబిఎస్ సీట్లతో మెడికల్ కాలేజీ మంజూరు కావడం జరిగిందని, మెడికల్ కాలేజీకి గత ప్రభుత్వం రూ.183 కోట్ల రూపాయలు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. గద్వాలలో 300 పడకల ఆసుపత్రి నిర్మాణానికి జీవో నెంబర్ రూ.149.16 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. నేడు ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మెడికల్ కాలేజ్ కు ప్రిన్సిపాల్ ను నియామకం చేస్తూ నిన్న ప్రభుత్వం తరపున ఉత్తర్వులు జారీ చేసి ప్రిన్సిపాల్ నవ కళ్యాణి ని నియమించడం జరిగిందన్నారు. గద్వాల లో నర్సింగ్ కాలేజీ కూడా మంజూరు కావడం జరిగింది, ఈ సంవత్సరం మూడవ అకాడమిక్ నర్సింగ్ కాలేజీలు తరగతులు కొనసాగుతున్నాయన్నారు. గతంలో ఈ ప్రాంతంలో సరైన వైద్య సదుపాయాలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉండేదని, కర్నూల్, హైదరాబాద్ రాయచూరు వంటి ప్రాంతాలకు వెళ్లి చికిత్సను పొందేవారన్నారు. గత తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఈ ప్రాంతంలో వైద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సదుపాయాలను అదేవిధంగా డయాలసిస్ సెంటర్ ను, డయాగ్నస్ సెంటర్ ను చేశామన్నారు. 180 పడకల ఉన్న ఆసుపత్రిని గత ప్రభుత్వం 300 పడకల ఆసుపత్రి నిధులు మంజూరు కావడం జరిగిందని, త్వరలోనే ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావడం జరుగుతుందన్నారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మార్చిలో ప్రారంభోత్సవం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని, మెడికల్ కాలేజీ అనుసంధానంగా మరొక 500 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేస్తామని తెలిపారు. నన్ను గద్వాల నియోజకవర్గం ప్రజలు మరొక్కసారి ఆశీర్వదించి గెలిపించడం జరిగిందని, వారి ఆశీర్వాదంతో గద్వాల నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్ విజయ్, మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి, సీతారాం రెడ్డి, కౌన్సిలర్ నరహరి గౌడ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎమ్మెల్యేను కలిసిన చైతన్య యువజన సంఘం కమిటీ



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడును శుక్రవారం రోజు అల్లంపూర్ లోని చైతన్య యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు హిమకుమార్ ఆధ్వర్యంలో కర్నూలులోని ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి నివాసంలో కలిసి ఎమ్మెల్యేను ఎమ్మెల్సీని నూతన కమిటీ సన్మానించారు చైతన్య యువజన సంఘం నూతన కమిటీ కొత్తగా ఏర్పాటు చేయడం జరిగిందని కాలనీలోని నెలకొన్న సమస్యలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్లాలని అభివృద్ధి విషయంలో సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే నూతన కమిటీ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మా వంతుగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని అభివృద్ధి విషయంలో ముందుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగ లక్ష్మయ్య ప్రవీణ్ బాలరాజు చందు నాగన్న కిషోర్ అనిల్ తదితరులు ఉన్నారు.

## మండలకేంద్రంలో అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన అక్షంతలను పురవీధుల గుండా తిరుగుతూఇంటింటికి పంపిణీ చేశారు. హనుమాన్ దేవాలయం వద్ద నుండి భజనలు చేస్తూ పురవీధుల గుండా తిరుగుతూ శ్రీ గెలవలాంబ మాత శ్రీ నరసింహా స్వామి శివాలయాలను దర్శించుకుని పురవీధుల గుండా తిరుగుతూ అక్షింతలను పంపిణీ చేశారు. భక్తులు మహిళలు అక్షింతలతో వచ్చిన శ్రీరాముని రథానికి మంగళహారతులతో స్వాగతం పలుకుతూ మొక్కులు చెల్లించుకుని అక్షింతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అంజన్ రెడ్డి భీమయ్య ధర్మారెడ్డి సైదులు జగన్మోహన్ రెడ్డి గెలవలాంబమాత దేవస్థానం చైర్మన్ వెంకటస్వామి మాజీ చైర్మన్లు జువ్వ కృష్ణయ్య కోట్ల వెంకటేష్ సింగిల్ విండో డైరెక్టర్ రాజా రంగారావు ఎన్ రమేష్ జనార్దన్ రాజయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గుర్తింపు రావాలి - జిల్లా పరిషత్ 6 స్థాయి సంఘం అధ్యక్షులు జర్పుల కళ్యాణి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రైతుకు గుర్తింపు రావాలి,వ్యవసాయం అంతరించిపోకుండా,వుండలని, జిల్లా పరిషత్ 6 వ స్థాయి సంఘ అధ్యక్ష్యులు జర్పుల కళ్యాణి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ లో నిర్వహించిన జెడ్పి 6 వ స్థాయి సంఘ సమావేశానికి ఆమే అధ్యక్షత వహించారు. వెనుకబడిన తరగతుల విద్యార్తుల విద్యాభివృద్ధికి, గణితం,ఇంగ్లీష్ సబ్జెక్ట్‌లలో బాగా చదవి%శీ%చాలని అధికారులతో అన్నారు బిసి కలశాలలు, వసతి గృహాలు,హాస్టల్స్, కార్పొరేట్ విద్యా, బిసి కార్పొరేషన్, రుణాలు, బిసిస్టడీ సర్కిల్, జిల్లా మైనార్టీల సంక్షేమము, దళితబంధు, బుగర్బ జలశక, ఎస్ సి,ఎస్ టి,బి సి, మైనారిటీ విద్యార్థుల పోటీ పరీక్షల, అంశల పైనా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి ఈ ఓ జ్యోతి , స్థాయా సంగ సబ్యులు, బి సి అభివృద్ధి, గిరిజన అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ,ప్రిన్సిపాల్ మరియు కన్వీనర్ రెసిడెన్షియల్ పాటశాల,అధికారులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**వంగూరు మేజర్‌న్యూస్:** సూర్య దినపత్రిక 2024నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం తాసిల్దార్ కిరణ్మయి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికా రంగానిది కీలకపాత్ర అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా పత్రికలు పనిచేస్తాయన్నారు. పత్రికా రంగంలో పనిచేసే జర్నలిస్టుల పాత్ర సమాజంలో కీలకమన్నారు. ప్రజాసమస్యలపై నిక్కచ్చిగా నిర్భయంగా వాస్తవాలను ప్రచురించే పత్రికలకు గుర్తింపు ఉంటుందన్నారు. ఇట్టి క్రమంలోసూర్య దినపత్రిక ముందు వరుసలోఉంటుందన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ ఎంపీ ఓ కృష్ణ ఆర్ ఐ సుధా జూనియర్ అసిస్టెంట్ సంతోష్ సూర్య పత్రికా విలేకరి జువ్వ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా రెజ్లింగ్ పోటీలకు కేజీబీవీ విద్యార్థిని ఎంపిక



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలంలోని మందిపల్లి పాత తాండకు చెందిన నాగలక్ష్మి తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో ఈనెల 19 నుంచి 30 వరకు జరగబోతున్న ఖేలో ఇండియా రెస్లింగ్ పోటీలకు ఎంపికైందని ప్రిన్సిపల్ తెలిపారు . ప్రస్తుతం దన్వాడ కేజీబీవీ ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుందని తండ్రి బాల్సింగ్ ఆటో డ్రైవర్ తల్లి అనిత అంగన్వాడి వర్కర్ అని తెలిపారు. పోటీకు నాగలక్ష్మి ఎంపిక అయినందున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## రేమొద్దులలో క్రికెట్ పోటీలు ప్రారంభం



**పానగల్ (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని రేమోద్దుల గ్రామంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీలను కెవిపిఎస్ వనపర్తి జిల్లా కార్యదర్శి భగత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేమోద్దుల గ్రామంలో గత 40 సంవత్సరాలుగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జి వెంకటయ్య, డివైఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, మల్లేష్, భాస్కర్, కాజా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార శాఖ గెజిట్ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా సహకార శాఖ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 2024 సంవత్సరం డైలీ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగర్ కర్నూల్ మీటింగ్ హాల్ నందు జరిగింది ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా సహకార గెస్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం. పద్య నాయక్ ,జిల్లా సహకార అధికారి నాగర్ కర్నూల్ రఘునందన్ రావు, జిల్లా సహకార ఆడిట్ అధికారి కార్యదర్శి ఎం, రవికుమార్ కోశాధికారి బి. మధు మరియు సహకార శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి గోవర్ధన్ గౌడ్ ,కార్యదర్శి వి. పురుషోత్తమరావు, జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి ,కార్యదర్శి రామ్మోహన్, జిల్లా సహకార గెజిటెడ్ మరియు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు సంఘ సీఈవోలు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరికి వెళ్తున్నారా తస్మాత్ జాగ్రత్త : సిఐ రామ్‌లాల్



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్ :** సంక్రాంతికి పండుగకు సొంత ఊర్లకు వెళ్లే వారు తస్మాత్ జాగ్రత్త అని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊరికి వెళ్లేటప్పుడు ఇంట్లో నగలు, డబ్బులు ఉంచరాధని తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని, ఇంటికి తాళాలు వేసి ఇంటి లోపల బయట లైట్ వేసి ఉంచాలని తెలిపారు. ఊరికి వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ఇస్తే ఆ ఏరియాలో పెట్రోలింగ్,నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని మరియు ఇంటి పక్కల వారికి సమాచారం అందించి ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పాలి. విలువైన వస్తువులు ఉంటే వెంట తీసుకుని వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా డైలీ న్యూస్ పేపర్, పాల ప్యాకెట్లు ఇంటి ముందర ఉండకుండా చూసుకోవాలి. ఇంటికి వేసిన తాళము బయటికి కనబడకుండా లాక్ వేసిన తర్వాత డోర్ కాటన్ వేయాలని కోరారు. మొత్తం సర్కిల్ పరిధిలో దొంగతనాలు జరగకుండా నిరంతరం పెట్రోలింగ్ పెంచడం జరిగిందని, మఫ్టీలో పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని సిఐ తెలిపారు.

### రానున్న వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా..

# పటిష్ఠమైన చర్యలు చేపట్టాలి

**- చెంచు గుడాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్ :** రాబోయే వేసవిలో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూలు కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి వేసవి ప్రణాళికపై శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్? హాల్? లో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, విద్యుత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నాలుగు మున్సిపాలిటీల్లో 86 వార్డులు, 20 మండలాల్లోని 726 గ్రామాల్లో నీటి వనరులను ఒక్కో ఏఈతో కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏ గ్రామంలో ఏ సమస్యతో త్రాగునీరు సరఫరా కావడం లేదు అందుకు కావాల్సిన మరమ్మత్తుల నిధుల అంచనాను సైతం సమావేశంలో కలెక్టర్ నిర్ధారించారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడైనా గ్రామాల్లో మరమ్మత్తులకు అవసరమైన పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పైపులను ఇతర చిన్న చిన్న మరమ్మత్తులకు కావలసిన రూ. 1 కోటి 50 లక్షల నిధులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కడైనా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఎస్సీ లీలావతిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పనిచేసే లైన్మెన్ల నీటి వృధా కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లోని 726 గ్రామాలలో 1,92,338 కుటుంబాలు, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో 10,625 కుటుంబాలు, కల్వకుర్తి మున్సిపాలిటీలో 9672 కుటుంబాలు, అచ్చంపేట మున్సిపాలిటీలో 7200 కుటుంబాలు, కొల్లాపూర్ మున్సిపాలిటీలో 6500 కుటుంబాలు ఉన్నాయని, ప్రతిరోజుకు గ్రామస్థాయిలో 100 లీటర్లు పట్టణ స్థాయిలో 135 లీటర్ల చొప్పున త్రాగునీటిని అందించాలని, ఒక నెలకు 0.7 టీఎంసీ నీరు జిల్లాలో త్రాగునీటి అవసరాలకు తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. రానున్న ఏడు మాసాల పాటు త్రాగునీటి అవసరాలకు కావలసిన 5 టీఎంసీలన్నీటిని శ్రీశైలం రిజర్వాయర్లు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్లు 827.9 లెవెల్లో 47.44 టీఎంసీల నీరు నిల్వ ఉన్నాయని అందులో 31 టీఎంసీల వరకూ డెడ్ స్టోరేజ్ గా పరిగణించబడుతుందని, అందుకు అనుగుణంగానే రానున్న వేసవి త్రాగునీటి అవసరాల అనుగుణంగా రిజర్వాయర్లు నీటి లభ్యత ఉండేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రానున్న వేసవిలో త్రాగునీటి ఎద్దడి ఏ గ్రామంలో కనిపించకుండా పక్కా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 88 చెంచు గ్రామాల్లోని ప్రజలకు నీటి ఎద్దడికి కావలసిన పక్కా ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి చెంచుగూడెం లోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు కావలసిన ఏర్పాట్లను ఇప్పటినుండే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నల్లమల్ల ఆవాస ప్రాంతాలలోని మైదాన స్థలాలలో బోర్ వెల్స్ వేసి పైపులైన్ ద్వారా త్రాగునీటిని అందించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 20 మండలాలలోని 461 గ్రామపంచాయతీల్లో, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ అచ్చంపేట నాలుగు మున్సిపాలిటీలలోని 86 వార్డుల వారీగా కలెక్టర్ త్రాగునీటి సమస్య వివరాలను ఏఈల ద్వారా సేకరించి, సమస్యల పరిష్కారానికి వెంటనే పరిష్కరించేందుకు పంచాయతీలు, మున్సిపాలిటీల ద్వారా నిధుల విడుదలకై కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అధికారులు అందుకు సంబంధించిన మరమ్మత్తు, చిన్న చిన్న పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా నూతనంగా నిర్మించిన 601 ఓవర్ హెడ్ ట్యాంకులు గత పాత నిర్మాణమై ఉన్న 592 ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా త్రాగునీటి సరఫరా లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా నీటి వృధాను అరికట్టి ప్రతిరోజు త్రాగునీటి అవసరాలకై ప్రజలకు అందించాలని ఆ విధంగా రానున్న ఏడు మాసాల పాటు ప్రణాళిక బద్ధంగా వివరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్, మహబూబ్నగర్ సర్కిల్ మిషన్ భగీరథ సూపరింటెంట్ ఇంజనీర్ కే వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఎలక్ట్రిసిటీ ఎస్సీ లీలావతి, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, మిషన్ భగీరథ డిఈలు హేమలత, మల్లేశ్వరరావు, సురేష్, సుదర్శన్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ జూనియర్ లెక్చరుల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా విభాగం జిల్లా అధ్యక్షుడు డి సైదులు మరియు ప్రధాన కార్యదర్శి భగవేణి నరసింహులు ఆధ్వర్యంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నోడల్ ఆఫీసర్ కార్యాలయ ఆవరణలో నాగర్‌కర్నూల్ జిల్లా ఇంటర్ విద్య నోడల్ అధికారి జి.వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరుకాగా రాష్ట్ర ప్రిన్సిపాల్ అసోసియేషన్ సహా అధ్యక్షులు రంగరాజుల మాధవరావు, జిల్లా సీనియర్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, వర్ధన్ రెడ్డి, విశిష్ట అతిథులుగా హాజరై ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా విభాగం ఉపాధ్యక్షురాలు సుప్రజాత, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ లక్ష్మి, లేడీ సెక్రటరీ పద్మావతమ్మ, కోశాధికారి బి.రవీందర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేణయ్య, గంటా వినయ్ కుమార్, మదన్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు రవి ప్రకాష్, వెంకట్ రెడ్డి, లైబ్రేరియన్స్ అసోసియేషన్ బాధ్యులు కే. రవీందర్ రెడ్డి, నిరంజన్, విద్యా సాగర్, నోడల్ ఆఫీస్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎండి నిరంజన్ జూనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయండి

**- ఎమ్మెల్యేకు విన్నవించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు**



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** దిన దినాభివృద్ధి చెందుతున్న రాజాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంతో అవసరమని... రాజాపూర్ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ విద్య కోసమై జడ్చర్ల, షాద్ నగర్, మహబూబ్ నగర్ తదితర పట్టణాలకు తరలి వెళ్తున్నారని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రాజాపూర్ మండలంలో కళాశాల ఎంతో అవసరమని తప్పనిసరిగా ఈ వినతిని తిరస్కరించకుండా త్వరలోనే మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి విన్నవించినట్టు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈవిషయమై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజాపూర్ మండలానికి చెందిన పలువురు యువకులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
13 జనవరి 2024

## బాధితకుటుంబానికి ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని నాలుగో వార్డ్ కాలనీలో తెలుగు మషన్న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో ఈ విషయాన్ని మండల ఇన్చార్జ్ సత్య షీలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి ఆర్థిక సాయం పంపించారు దీంతో నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాలపిరు మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య శాంతయ్య యాదగిరి శివ శంకర్ శ్రీరాములు లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## పెన్షనర్స్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ (టిఏపిఆర్‌పిఏ) 2024 ఏడాది డైరీలు, క్యాలెండర్లను డిటిఓ శ్రీనివాస్ శుక్రవారం పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ తమపరిధిలో ఉన్న పెన్షనర్ల సమస్యలను తప్పనిసరిగా పరిష్కరిస్తామని, ఫోన్ ద్వారా తెలిపినా స్వీకరిస్తామన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామ దాస్ మాట్లాడుతూ సర్వీస్ పెన్సనర్ చనిపోయిన తరువాత ఫ్యామిలీ పెన్సనర్ పుట్టిన తేదీ లేకపోవడం వల్ల వలన 70 ఏళ్లకు రావలసిన అడిషన్ క్వాంటమ్ పెన్షన్ పొందలేక పోతున్నారని దృష్టికి తీసుకురాగా,వారి పుట్టినతేదీకి సంబంధించిన ఏదైనా ధ్రువపత్రం తీసుకు వస్తే నమోదు చేస్తామని తెలిపారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నాయకులు ఈశ్వరప్ప, తానాజీ, నర్సింలు, ఎన్ కిష్టయ్య, మృత్యుంజయ రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## పీయూపీజీ ప్రిన్సిపాల్ డా.ఎన్.చంద్రకిరణ్‌కు ఫెలోషిప్



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక రంగానికి చెందిన డిఎస్టీ–సెర్బ్( సైన్స్ అండ్ ఇంజిరింగ్) వారు. ప్రతిఏటా ఇచ్చే టీచర్ అసోసియేట్ షిప్ ఫార్ రీసెర్చ్ ఎక్సవెన్స్, పెలోషిప్‌కి కెమిస్ట్రీ విభాగాధిపతి, పాలమూరు యూనివర్సిటీ పీజీకాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.చంద్రకిరణ్ ఎంపికయ్యారని శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. దీనితో పాటు మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ గ్రా0ట్స్ కింద రూ.15,00, 000లు మూడు సంవత్సరముల పాటు ఇస్తారు. ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉదేశ్యం హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వారి సహకారం తో సినియర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్, అయిన డా.మద్దిశ్రీధర్ రెడ్డితో కలిసి ఈ ప్రాజెక్ట్ చెయ్యడానికి అవకాశం కల్పించారు. డాక్టర్ చంద్రకిరణ్‌కు ఐఐసిటిలో గల ఇంటర్నేషనల్ ఫెసిలిస్ టాప్ అన్నింటిని 03 సంవత్సరముల పాటు ఉచితంగా ఉపయోగించడానికి మంజూరు లభించింది. ప్రిపరేషన్, క్యారెక్టరైజేషన్ అండ్ సింథటిక్ అప్లికేషన్స్ ఆఫ్ లివీస్ బేస్ అడ్డక్ట్స్ ఆఫ్ డబ్కో యాస్ డైరెక్ట్ గ్రీన్ రిఫజెంట్స్ విత్ గుడ్ ఈ–ఫాక్టర్ అనే అంశానికి ఈ ప్రాజెక్ట్స్ మరియు “ఫెలోషిప్ లభించింది. ఈ ప్రాజెక్ట్స్ యొక్క ముఖ్య ఉద్దేశం పర్యావరణ హితంగా పరిశోధన చేసినూతన కారకాలను కనుగోని వాటిని సమాజ హితానికి ఉపయోగించుకోవడానికి ఉపయోగపడు తుంది. ఈ ప్రాజెక్స్ క్రింద విద్యార్థికి కూడా ఐఐసిటీలో తన పరిశోధన తీసుకోవడానికి వీలు కల్పిస్తారు. తెలంగాణరాష్ట్రంలోని ఆరుకోత్త విశ్వవిద్యాలయాలలో మొట్ట మొదటిసారిగా ఫిలిషిప్ ఫెలోప్రాజెక్ట్ ఇది. ఈ ప్రాజెక్ట్స్ చివరికి పలు ఇంటర్ నేషనల్ జర్నల్స్‌లో వబ్లికేషన్స్. తో పాటు కొత్తగా పెటెంట్ హక్కులు పొంద డానికి వీలుంటుంది. ఈ ప్రాజెక్ట్స్ సాద్య పదటానికి సహకరించిన డా.మద్ది శ్రీధర్ రెడ్డి (ఐఐసిటీ)కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పియు విసి ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్, ఐఐసిటీ డైరెక్టర్ డా.శ్రీనివాస రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గిరిజ మంగతయారు, రెండు ప్రాజెక్టు మంజూరు చేసిన డిఎస్ టి–సెర్బ్‌కి సహకరించిన అందరికి డా.చంద్రకిరణ్ ధన్యవాదాలు తెలిపారు. న్యాక్ గ్రేడింగ్‌లో విశ్వవిద్యాలయానికి కూడా గొప్ప విషయమని విద్యావేత్తలు, పరిశోధకులు హర్షంవ్యక్తం చేశారు.

# పార్లమెంటు ఎన్నికల ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందిస్తాం

### - జిల్లా అదనపు కలెక్టర్ తిరుపతిరావు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల నేతలు సహకారం అందించాలని వనపర్తి జిల్లా అదనపు(రెవేన్యూ) కలెక్టర్ తిరుపతి రావు అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియ, వ్యయ నిర్వాహణ, అక్సలరీ ఫోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరములు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం ధరఖాస్తు చేరుకునేందుకు అవగాహన చేస్తున్నామని తెలిపారు. పూర్తి సమాచారం తో కూడిన ఓటరు జాబితా ను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. నకిలి ఓట్లను గుర్తించి ఓటరు జాబితా లో నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు ముందు ఓటర్ పోల్ చిట్టిలను పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, అన్ని జాగ్రత్తలు తీసుకొని నామినేషన్ పత్రాలను సమర్పించాలని , అలాగే ఆయా రాజకీయ పార్టీలు సైతం వారి అభ్యర్థుల నామినేషన్ల సమర్పణ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒకటికి రెండుసార్లు ముందే తనిఖీ చేసుకొని నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. నామినేషన్ల దాఖలు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ప్రొఫార్మాలు ఇతర పత్రాల సమర్పనపై జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సవివరంగా తెలియజేశారు. అభ్యర్థులు, అలాగే రాజకీయ పార్టీలు సమర్పించే డిక్లరేషన్లు, ఇతర వివరాలను పార్టీలు వారి అభ్యర్థులకు సంబంధించిన క్రిమినల్ అంటిసిడెంట్స్ ప్రచురణ ఫారాల వివరాలు,సమర్పించాల్సిన సమయాల పై వివరంగా తెలియజేశారు. అంతేకాక మహబూబ్ న గర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం పరిధిలో ఏర్పాటు చేయనున్న ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలను తెలియజేశారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్నీ పార్టీలు సహకరించాలని మరోసారి ఆయన విజ్ఞప్తి చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల కరస్పాండెంట్ మేకల రాజేందర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, విద్యార్థులకు ముగ్గుల, పతంగి పోటీలు నిర్వహించడం జరిగింది, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు, మన ప్రాచీన కాలం నుంచి వస్తున్న గంగిరెద్దులని కళాశాల ప్రాంగణంలోకి ఆహ్వానించి గంగిరెద్దుల ప్రాశాస్త్రాన్ని తెలియజేస్తూ గంగిరెద్దుల ఆటని ఆడించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులతో కలిసి పాలను పొంగించారు, భోగి మంటలు వేసి విద్యార్థులు కోలాటాలు, నృత్యాలతో అలరించారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, డైరెక్టర్ సహస్ర, అధ్యాపకులు నవీన్, ప్రవల్లిక, రహమత్, సిద్దార్థ, అమీర్, బాలరాజు, శ్రీను తదితరులు ఉన్నారు.

## గోపన్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే





**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలోని గోపన్ పల్లి గ్రామంలో శ్రీకాంత్ రెడ్డి నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. పూజా కార్యక్రమం అనంతరం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డిని అభినందించడం జరిగింది. అంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే ని సన్మానించి, తన చిత్రపటాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మరియు గోపన్ పల్లి ,మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు, కుమ్మరి బుచ్చన్న, మఠం సురేష్ స్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో పాఠశాల చదువుతున్న విద్యార్థులు సంక్రాంతి పండుగ సంస్కృతిని ఉట్టిపడేలా రంగు రంగుల ముగ్గులను వేశారు. అదేవిధంగా విద్యార్థులు వ్యాసరచన జీవిత చరిత్ర యువతకు ఆదర్శం అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈ బహుమతులను గణతంత్ర దినోత్సవం రోజు ఇవ్వడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహారాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమన్ మహారాజ్, కే సునీత, ఫాతిమా, దత్త ప్రసాద్, పి. సునీత, శ్యాం ప్రసాద్, అనిల్ కుమార్, రవికుమార్, స్వామి, అంజీలమ్మ, ఎల్లప్ప, రమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** 18సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర ఎన్నికల కమిషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు ఎలక్ట్రోరోల్ రోల్ సవరణ కార్యాక్రమం చేపట్టబడుతుందని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల జనవరి 01 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటర్ల జాబితాలో వారికీ సంబంధించిన నివాస ఆధారాలతో ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. ఓటరుగా దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 22వ తేదీ వరకు ఉందని తెలిపారు. ఓటర్ల జాబితాలో నమోదు కొరకు చేసుకొనే వారు గ్రామంలో స్థిర నివాసులై ఉండవలెననీ, దరఖాస్తుల్లో ఖచ్చితమైన నివాస ధృవపత్రం, ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికేట్ సంతకం చేసిన డిక్లరేషన్ ను జతపర్చవలెను. గ్రామంలో నివాసం లేని ఇతర రాష్ట్రాల ప్రజల పేరు ఓటర్ల జాబితాలో మోదు చేసుకొనుటకు ఎవరైనా ప్రయత్నిస్తే వారి పై చట్ట రిత్యా చర్య తిసుకోనబడునని తెలిపారు.

## నిడ్జింత జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**మద్దూర్ మేజర్ న్యూస్ :** కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో పూర్వ విద్యార్థుల 2002 - 2003 ,10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాల అవరణలో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు అందరు కలిసి ఆత్మీయ సమ్మేళనము నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వారు ఒక్కరికొక్కరు ఆత్మీయ పలకరింపు తో ఎంతో ఆప్యాయంగా సరదాగా అంగరంగ వైభవంగా స్నేహితులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు



**మద్దూరు మేజర్‌న్యూస్ :** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పల్లెగడ్డ తాండకు చెందిన అనిల్ నాయక్, చేందర్ నాయక్ శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపామన్నారు.

## నల్లజానమ్మ అమ్మవారికి తిమ్మన్న దంపతుల హారం వితరణ



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణానికి చెందిన అడ్వకేట్ తిమ్మన్న, విజయలక్ష్మి దంపతులు నల్లజానమ్మ అమ్మ వారికి హారం వితరణ చేశారు. రూ.63,000 విలువ చేసే బంగారు హారంను అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సమర్పించారు. ఆలయ పూజారి నాగేందర్, ఆలయ కమిటీ సభ్యులు తిమ్మన్న దంపతులను శాలువాకప్పి సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలి

### - జేపీఎన్ సీఈ చైర్మన్ రవికుమార్

**పాలమూరు మేజర్‌న్యూస్:** స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కెఎస్.రవికుమార్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా ధర్మాపూర్ వద్ద ఉన్న జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువ జన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కె ఎస్ రవికుమార్ కళాశాల ఆవరణలోని స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూయువజన కేంద్రం ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఆడిటోరియంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ యువతను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని భారీ తెరపై విద్యార్థులకు వినిపించారు.

## వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి : ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి





**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** భారత దేశ ఔన్నత్యాన్ని, విశిష్టత ను దశదిశలా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడు స్ఫూర్తితో యువత ముందు సాగాలని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని మండల పరిధిలోని నెల్లి కొండి గ్రామంలో వివేకానంద స్వామి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తును రూపొందించడంలో యువత యొక్క ప్రాముఖ్యత దేశ పురోగతి, ఆవిష్కరణ మరియు పరివర్తనాత్మక మార్పు వైపు నడిపించే యువత ఒక శక్తి అన్నారు. దేశ బలం యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత చేడు మార్గాలో పయనించకుండా వివేకానందును సూక్తులు, రచనలు, భోధనలు, సందేశాలను అనుసరించి ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి నరేందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ వెంకటేష్ అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి నాయకులు జైపాల్ రెడ్డి శేఖర్ నాగరాజు మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని అడుగుజాడల్లో నడుద్దాం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో మాట్లాడుతూ... ప్రియమైన సోదర సోదరీమణులారా అని ఇంగ్లీషులో అనగానే... ఒక్కసారిగా హాలు మొత్తం లేచి నిలబడి చప్పట్లతో మార్మోగిందని అన్నారు. ఆ తర్వాత భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. ప్రపంచంలోని అన్ని దేశాల గౌరవాలను భారతదేశం తన భుజస్కంధాలపై మోస్తుందని ఉదాహరించారు. నేటి యువతకు వివేకానంద బోధనలు ఆదర్శనీయని అన్నారు. కార్యక్రమంలో నేతలు కోళ్ళ వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, గోలపల్లి నారాయణ, కట్టా వెంకటేష్, పెద్దింటి మల్లేశ్, శాలం బిన్ ఉమర్, బి.వెంకటేశ్, సురేందర్ గౌడ్, నగేశ్, కల్లూరి గోవర్ధన్, ఫయాజ్, రెహమాన్, ఇతర నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనీ బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము కోరారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో వికసిత్ భారత సంకల్పయాత్ర క్యాలెండర్ ను బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం,ఆవాస్ యోజన ద్వారా ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రుణం,ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్,పేద ప్రజల కడుపు నింపేందుకు 5 కేజీ ల బియ్యం, సాంప్రదాయకుల వృత్తులను ప్రోత్సహించేందుకు విశ్వకర్మ పథకం ద్వారా శిక్షణ, బ్యాంకు రుణాలు కల్పించడం,వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.వనపర్తి జిల్లా కు రైల్వే లైన్ మంజూరు చేసి, సర్వే కోసం నిధులు కూడా నిధులు కేటాయించారనీ, సోమశిల బ్రిడ్జ్ కు 2వేల కోట్లు కేటాయించి పనులు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆలయంలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ వికసిత్ సంకల్ప యాత్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గూడూరు యాదగిరి,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవరాజు,యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్, ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## విహారయాత్రలో సింగల్ విండో అధికారులు సిబ్బంది

### - రైతుల పిర్యాదుతో విచారణకు ఆదేశించిన డిసిఓ



**పానగల్(మేజర్ న్యూస్):** మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయ అధికారులు సిబ్బంది గత రెండు రోజులుగా విహారయాత్రలో ఉన్నట్లు మండలంలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నోడిఓ సర్టిఫికెట్లు, ఇతర అవసరాల నిమిత్తం రైతులు సింగిల్ విండో కార్యాలయానికి రావటంతో పానగల్ విండో సీఈవో తోపాటు ఐదుగురు సిబ్బంది గత రెండు రోజులుగా కార్యాలయానికి రావటం లేదనేది తెలిసి వచ్చింది. దీంతో రైతులు రెండు రోజులు అధికారులు కార్యాలయానికి హాజరు కాకపోవటంపై కూబీ లాగగా ప్రత్యేక వాహనాలలో విహారయాత్రలకు వెళ్లినట్లు తెలియటంతో రైతులు వనపర్తి ఇంచార్జి డిసిఓ రఘునాథరావుకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఇంచార్జి డిసిఓ రఘునాథరావు విచారణ ఆదేశించారు, వనపర్తి డిసిఓ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ పానగల్ సింగిల్ విండో కార్యాలయానికి వచ్చి విచారణ చేపట్టగా సీఈవో భాస్కర్ గౌడ్ తో పాటు ఐదుగురు సిబ్బంది గత రెండు రోజులుగా హాజరు రిజిస్టర్ లో సంతకాలు చేయలేదని తెలింది, కార్యాలయానికి గైరహజరైన అధికారులు సిబ్బంది ఎక్కడికి వెళ్లారని కార్యాలయంలో ఉన్న ఇద్దరు సిబ్బందిని జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్ వివరణ కోరగా సెలవుల్లో ఉన్నారని తెలిపారు. సెలవు సంబంధించిన లెటర్ ఎక్కడ ఉందని అడగటంతో ఇద్దరు సిబ్బంది చేతులెత్తేశారు. విహారయాత్రకు వెళ్లిన వారిలో సింగిల్ విండో కార్యాలయ అధికారులు సిబ్బందితో పాటు మండలంలోని గ్రామాలలో సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కూడా ఉన్నారని తెలుస్తుంది. ఒకే సమయంలో ఇంతమంది అధికారులు సిబ్బంది అనధికార సెలవుపై వెళ్లటం పలు విమర్శలకు దారితీస్తుంది. దీనిపై వనపర్తి ఇన్చార్జి డిసిఓ రఘునాథరావు వివరణ కోరగా పానగల్ సింగిల్ విండో కార్యాలయ అధికారులు సిబ్బంది కార్యాలయానికి గైర్హాజరు అయిన దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం
13 జనవరి 2024

## ఆర్థిక సాయం అందజేత



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌కు చెందినరాజ్ కుమార్ హైదరాబాదులోని సిపిఐ ఆఫీసులో రెడ్ గాడుగా పనిచేసేవారు. క్రిస్మస్ కు తన గ్రామానికి చేరుకుని జనవరి 4వ తేదీన గుండెపోటుతో మృతి చెందారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎక్స్ ఎమ్మెల్యే చాడే వెంకటరెడ్డి సిపిఐ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు శుక్రవారం శాంతినగర్ కు చేరుకుని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో సీనియర్ నాయకులు పూర్ణచంద్రరావును కలుసుకొని గతంలో సంఘటన గురించి మాట్లాడుకున్నారు. సిపిఐ నాయకులకు పూర్ణచంద్రరావు ఘనంగా సన్మానించారు. అక్కడి నుండి రాజ్ కుమార్ ఇంటికి చేరుకుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్ కుమార్ తల్లిదండ్రులకు ఐదు లక్షల రూపాయలు సిపిఐ పార్టీ తరఫున అందజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ .రాజకుమార్ సిపిఐ ఆఫీసులో గత ఆరు సంవత్సరాల నుంచి పని చేసేవారు. అందరి మనసులో ఎప్పటికీ గుర్తుండేవారు. రాజ్ కుమార్ గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని రాజ్ కుమార్ తల్లిదండ్రులకు ఏ కష్టం వచ్చినా ఏసమస్య వచ్చినా వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు .సిపిఐ పార్టీ కులాలకు మతాలకు ఒక దేవాలయం గా పని చేస్తుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటలు స్నేహ బావంతో ఆడాలి
## క్రికెట్ పోటీలను ప్రారంభించిన రాగివేణు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఆటలను క్రీడా కారులు స్నేహభావంతో ఆడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాగివేణు అన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణం రాయిగడ్డలో సంక్రాంతి పండగ సందర్భంగా టీ20 క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. పండగల సందర్భంగా పట్టణాలలో,పల్లె ల్లో క్రికెట్ పోటీలు నిర్వహించడం సహజమన్నారు. క్రీడాకారులు ఉన్నతంగా ఎదగడానికి క్రీడా రంగంలో రాణించడానికి తమ ప్రతిభాపాటవాలు చాటాలన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొనడానికి వివిధ ప్రాంతాల కు చెందిన క్రీడా కారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన దాసరి బిచ్చన్న మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు శ్రీరంగాపూర్ మండల జడ్పిటిసి ఏమ్.రాజేంద్రప్రసాద్ యాదవ్ , వనపర్తి జిల్లా కాంగ్రెస్ మత్స్యకారుల కమిటీ చైర్మన్ యాదయ్య శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి.రాములు యాదవ్, ఉపాధ్యక్షులు విష్ణు, రామచంద్రి, టాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గోవిందు, మద్దిలేటి, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ , నరసింహ, దిలీప్, అరవింద్, ప్రణీత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** యువతకు స్వామి వివేకానందుని ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిదాయకమని పంచగవ్య విధ్యాపీఠం డైరెక్టర్ ప్రో. ప్రసాద్ అన్నారు. జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 122వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రో. ప్రసాద్‌మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన జీవన శైలి మనకు ఎన్నో జీవిత పాఠాలు నేర్పిస్తుందని అన్నారు. అననుకూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని విజయం ఎలా సాధించాలో ఆయన జీవన విధానం నేర్పిస్తుందని ఆయన అన్నారు. అందుకే అటువంటి మహనీయుని గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. యువత తమ శక్తిని నిర్వీర్యం చేసుకోకుండా సన్మార్గములో పయనించి దేశ అభ్యున్నతికి దోహదపడాలని ఆయన అన్నారు. జిల్లా డిఆర్డిఏ పిడి నర్సింగరావు మాట్లాడుతూ వివేకానందుడు గురించి తెలుసుకోవాలన్నప్పుడు ఆయన గురువైన రామకృష్ణ పరమహంస మరియు శిష్యురాలైన విదేశీయ సోదరి నివేదిత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతోపాటు దేశభక్తి, సేవా భావం కలిగిన యువత దేశానికి ఎంతో అవసరమని వివేకానంద తెలియజేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల వనరుల శాఖ అధికారిని రమాదేవి జిల్లా విద్యాశాఖ అధికారి డా. గోవిందరాజులు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, సూపరిండెంట్ జాకీర్ అలీ, జిల్లా యవజన క్రీడల శాఖ అధికారి సీతారాం, కృష్ణయ్య తోపాటు వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు జి. రామకృష్ణ, సంపత్ కుమార్ మరియు అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో పాటలు మరియు వర్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందచేశారు.

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆధునిక యుగపు గొప్ప ఆధ్యాత్మికవేత్త,మార్గదర్శకుడు, అసమాన ప్రతిభా పాటవాలు గల వక్త,జాతీయ భావాల జంఝుమారుతం, మానవతావాది, సంఘ సంస్కర్త స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా చిత్ర పటానికి జిల్లా అధ్యక్షులు జే. రామచంద్రారెడ్డి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కోశాధికారి వెంకటశెట్టి, మండల శాఖ అధ్యక్షుడు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్యదర్శి యుగంధర్ రెడ్డి,శ్రీనివాసులు, రాములు,నరసయ్య, కృష్ణయ్య పాండురంగయ్య, వీరేశలింగం, జగన్మోహన్ రావు, జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విద్యార్థి భావి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యార్థి దశ నుండే స్వామీ వివేకానందుడి స్ఫూర్తిని అలవర్చుకోవాలని డిఇఓ గోవిందరాజులు అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో స్వామి వివేకానంద చిత్ర పటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా డీఈవో మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుని ఆదర్శాలను, స్ఫూర్తిని నేటితరం విద్యార్థులు కొనసాగించాలన్నారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. స్వామి వివేకానంద భారతీయతకు చిహ్నం అన్నారు. విద్యార్థులు వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని, దేశ అభివృద్ధికి, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధికి మన వంతు సహకారాన్ని అందించాలని డిఈవో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి సెక్టోరల్ అధికారులు షర్ఫుద్దీన్ నూరుద్దీన్ మురళీధర్ రెడ్డి ఎస్ పి సి ప్రసాద్ గౌడ్ రవి యాదవ్, కార్యాలయ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** స్థానిక యం.వి.యస్ ఆర్ట్స్అండ్ సైన్స్ కాలేజీ లోశుక్రవారం యన్.యస్.యస్ విభాగం అధ్వర్యంలో స్వామీ వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి మాట్లాడుతూ, భారత దేశ ఆధ్యాత్మికత ను 1893 లో అమెరికా చికాగో జరిగిన ప్రపంచ ఆధ్యాత్మిక సదస్సు కు హాజరై భారత దేశ గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని , అలాగే తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీద “ రామకృష్ణ మిషన్ 1897 లో స్థాపించి మానవ సేవయే మాధవ సేవ అనే పేరుతో సేవా చేస్తూ ఆ సందర్భంగానే ప్రకృతి విపత్తులు సంభవించిన్నపుడు, ప్రజలకు ఉచిత బోజన సదుపాయాలను, పేదవారికి అవసరమైన వస్తువులను అందిచి వారి అభివృద్ధికి విశేషమైన కృషి చేశారని పేర్కొన్నారు. మరియు వివేకానంద స్ఫూర్తి తో తాను కూడా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నుండి డాక్టరేట్ పూర్తి చేసి తాను ఈ స్థాయికి ఎదిగానని తన అనుభవాలను గుర్తు చేస్తూ, విద్యార్థిని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ కూడా స్వామీ వివేకానందుని ఆదర్శాలను, బోధనలను ఆచరించాలని సూచించారు. స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా యన్.యస్.యస్ అధ్వర్యంలో జరిగిన క్విజ్, రంగోలి, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. స్వామీ వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లు ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.సత్య నారాయణ గౌడ్, ఈశ్వరయ్య, యన్ యస్ యస్ అధికారులు రాఘవేంద్ర రెడ్డి,స్వరూప ,నిరంజన్ గౌడ్, నాగరాజు , ఖాదర్ వలీ, బాలరాజు ,వీణ ,బాలు యాదవ్, అధ్యాపకులు తిరుపతయ్య , రవీంద్రనాథ్,సతీశ్ రెడ్డి, వేణు గోపాల్,రాజేందర్,మల్లేష్ , తదితర అధ్యాపకులు ,విద్యార్థిని ,విధ్యార్థులు పాల్గొన్నారు.

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలో స్వామి వివేకనంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఏపీపి మండల కార్యదర్శి రాఘవేందర్ మాట్లాడుతూ దేశానికి యువత పట్టుకొమ్మలాంటివారని యువకులు స్వామి వివేకానందుని బాటలో పయనిస్తూ వివేకానందుని స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఈ













కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మండల్ కార్యదర్శి రాఘవేందర్ , హన్మగళ్ళ బాల్ రాజ్, పవన్ ప్రభ, మహేష్, విఘ్నేష్, మణికంఠ, నర్సింగ్ నాయక్, విజ్ఞాన్, తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** జిల్లా బిజెపి పార్టీ ఆఫీసులో బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన వికసిత భారత్ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పాల్గొన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి వరుణ్ వందే,పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి, అనుజ్ఞ రెడ్డి, భరత్ , పాలమురు జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి ,గడ్డం నాగరాజు ఉపాధ్యక్షులు కృష్ణంరాజు,జిల్లా కార్యదర్శి కావలి దుర్గాప్రసాద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**మద్దూరు మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి మాట్లాడుతూ యువకులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.సి, శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వామీజీ భారత దేశ ఔన్నత్యాన్ని చికాగో సమావేశములో తెలియ జేసిన సన్నివేశాలను, గ్రామ యువకులకు తెలియపరచారు, వంద మంది యువకులు తన వెంటనడిస్తే దేశ స్వరూపాన్ని మార్చి వేస్తనన్న మహనీయుడు, 39 వత్సరాల వయసులోనే తనువును చలించడం చాలా బాధాకరం.అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కే కృష్ణ రెడ్డి, కే శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శేకర్ రెడ్డీ,నందు, జనార్ధన్,రఫీ నగేష్, జంగి రెడ్డీ శ్రీనివాస్ ,కాశీనాథ్, అంజి , తిమ్మరెడ్డి, వెంకటరాములు పాల్గోన్నారు.

***ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి వేడుకలు***

వడ్డేపల్లి మేజర్ న్యూస్: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ బోదిని జూనియర్ కళాశాలలో శాంతినగర్ ఏబీవీపీ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్ మాట్లాడుతూ .స్వామి వివేకానంద ప్రపంచానికి నిజం కావడానికి .తనకు తానుగా నిజాయితీగా ఉండడమే అని ఆయన అన్నారు. శాంతినగర్ ఏబీవీపీ కార్యకర్తలు రాము. పరుష .వంశీ .రాజు. కళాశాల టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో స్వామి వివేకా నంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. కౌకుంట్ల మండల నాయకులు కిషన్ రావు, ఎంపిటిసి కిష్టన్న, ప్రముఖ సామాజికవేత షేక్ అబ్దుల్ జాంగిర్, నాయకులు గాండ్ల శ్రీకాంత్, ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, గ్రామ పెద్దలు యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని కారుకొండ, లింగం పల్లి మరికల్ నవాబ్ పేట తదతర గ్రామాల్లో స్వామి వివేకానంద 161జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొని విజవంతం చేశారు.

**ధన్వాడ మేజర్ న్యూస్ :** దువ్వాడ మండల కేంద్రంలోని సాయి సరస్వతి విద్యా మందిర్ నందు వివేకానంద జయంతి సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీ వ్యాసరచన పోటీ నిర్వహించి బహుమతులు అందజేసి సంక్రాంతి సందర్భంగా చిన్నారి విద్యార్థుల చేత గాలిపటాలను వేశారని కరస్పాండెంట్ మరాఠి నారాయణ ముదిరాజ్ తెలిపారు.

**కృష్ణ మేజర్‌న్యూస్:** భారతదేశ ఔన్నత్యాన్ని, విశిష్టతను దశదిశలా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడు ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని కున్సి మాజీ సర్పంచ్ సోమ శేఖర్ గౌడ్,మాజీఉప సర్పంచ్ నల్లే నర్సప్ప అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని మండల పరిధిలోని కున్సీ గ్రామంలో గ్రామస్తుల అధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకరమ్మ ఆంజనేయులు గౌడ్, ఎంపీటీసీ రాంచంద్ర, ఎమ్. ధర్మరాయ, రాంచంద్ర మాస్టర్, రుద్రప్ప, వార్డ్ సభ్యులు మహాదేవప్ప, సిద్ధిలింగారెడ్డి,నల్లే సాంబశివ, శరణగౌడ,పిట్టల ప్రభు, జెగ్గిలి హన్మంతు, శివాజీ, సాంబ, పూజారి బీరప్ప, యువకులు తదితరులు పాల్గొన్నారు.

***యువశక్తి ప్రేరణ కలిగించిన జ్ఞాన యోధుడు స్వామి వివేకానంద***

***– లయన్స్‌క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్ బాబు***

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** యువశక్తి ప్రేరణ కలిగించిన జ్ఞాన యోధుడు స్వామి వివేకాన%శీ%ద అని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూర్ చౌరస్తా లో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రపంచ దేశాలను భారత దేశ యువ శక్తిని పరిచయం చేసిన గొప్ప ఆధ్యాత్మిక వేత్త అని అన్నారు. స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. కల్వకుర్తి


















లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కలిమిచేర్ల రమేష్ ,ప్రధాన కార్యదర్శి చిగుళ్ల పల్లి శ్రీధర్ లు మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు హిందూ తత్వం సోదర భావాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన దార్శనికుడు స్వామి వివేకానంద అని అన్నారు. అంతకుముందు స్వామి వివేకానంద చిత్ర పటానికి పుల మాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు, ఈ కార్యక్రమంలో కోశాధికారి గోవింద్ శ్రీనివాస్, పీఆర్వో అప్పుయిపల్లి శ్రీను,దుగ్గి వెంకటేష్, గుబ్బ కిషన్,పూరి రమేష్, రవి గౌడ్, వీరబొమ్ము శ్యామ్, దారమోని గణేష్,కుడుముల సురేందర్ రెడ్డి,డాక్టర్ పవన్, సతీష్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ.** స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో 39 మంది రక్తదానం చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలోఎంపీటీసీ చక్రవర్తి గౌడ్. దుర్గాపురం యాదయ్య. వరికుప్పలకొండలు హరిప్రసాద్ గౌడు. కృష్ణమాచారి శివరాం యాదవ్. కోమ్మగోని శ్రీనివాస్ గౌడ్. వరికుప్పల శివ, పోలే సురేష్ వరికుప్పల ఆంజనేయులు. కొమ్మ గోని శివ గౌడు. లింగం శివ, పసుపుల రాఘవేందర్. హరీష్ యాదవ్, ఎండి షకీల్ బాబా, కుమార్, బాలకృష్ణ, కానుగుల బాలకృష్ణ, సర్వేష్, కొమ్మ గోని శరత్, మాడుగుల రవితేజ, గోవర్ధన్ గౌడ్, రత్నావత్ వినోద్ పోలే రాజేష్. తదితరులు పాల్గొన్నారు యువశక్తి యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

**కోయిలకొండ మేజర్ న్యూస్:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కోయిల్ కొండలో స్వామి వివేకానందుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణయ్య మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ వివేకానందుని ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. భారతదేశానికి అందించిన సేవలు ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. అంతకుముందు స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జీ రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, నాగరాజు, రామస్వామి, గౌస్, వై రాజు గౌడ్, నారాయణ గౌడ్ లక్ష్మీనారాయణగౌడ్, మనోజ్, విక్రమ్ గౌడ్, రాజు, శ్రీను,గణేష్, మైబు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** రక్తదానం చేసిన మండల తహశీల్దార్ మురళి గౌడ్, ఆర్ఐ రాధాకృష్ణ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో హనుమాన్ యూత్ సభ్యులు ఎం. గంగాధర్ యాదవ్, కాళ్ళ రాఘవేంద్ర, సిట్టి రాజుల శివ మరియు పిఆర్టియు శ్రీరంగాపూర్ మండల ప్రధాన కార్యదర్శి వసంతపురం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ సర్పంచ్ శ్రీమతి వినీల రాణి కురుమయ్య , శ్రీరంగాపూర్ తహశీల్దార్ మురళిగౌడ్, ఎంపిడివో ప్రసన్న కుమారి, ఏఎస్సై రాజశేఖర్ రెడ్డి, ఎంపివో రాజు హాజరయ్యారు. రక్తదానం ప్రాణదానంతో సమానం: సర్పంచ్ వినీల రాణి కురుమయ్య. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ వినీల రాణి కురుమయ్య మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని, రక్త దాతలను, రక్తదాన శిబిరం నిర్వహించిన హనుమాన్ యూత్ సభ్యులను అభినందించారు. రక్తదానం చేసిన తహశీల్దార్ మురళి గౌడ్‌ని, ఆర్ఐ రాధాకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కుమ్మరి గోవిందు, రామరాజు, జె.అశన్న, శ్రీను, రమేష్, హముమాన్ యూత్ సభ్యులు సతీష్, మహేష్, సాయి నందన్, ఈశ్వర్, మల్లేష్, నవీన్, నవీన్ రాజు, నరేష్, శేఖర్, హరి ప్రసాద్, బన్ని, భాను తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్ మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా అలంపూర్‌లోని శ్రీ వివేకానంద యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు పలు కార్యక్రమాలు చేశారు. మొదటగా స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే విజయుడు యువజన సంఘం అధ్యక్షులు రజని బాబు పూజ చేసి పూలమాలలు వేసి ఆయనకు నివాళు లర్పించారు. దశబ్దకాలంగా నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అల్లంపూర్ పట్టణ మరియు వివిధ గ్రామాల నుండి యువకులు ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకొని రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంవత్సరం అత్యధికంగా 86 మంది రక్తదానం చేశారని అధ్యక్షులు తెలిపారు. అలాగే జయంతి ఉత్సవాలలో భాగంగా అల్లంపూర్ పట్టణంలోని అన్ని పాఠశాలకు మరియు కళాశాలలకు నిర్వహించిన పోటీలకు గాను దాతల సహకారంతో బహుమతులను మరియు మెమెంటో అందజేశారు. అనంతరం రక్తదానంలో పాల్గొన్న వారికి విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ గౌరవ అధ్యక్షులు పోలీస్ చిన్నయ్య, కార్యదర్శి రంగస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మోహన్ రెడ్డి , టెంపుల్ చైర్మన్ చిన్న కృష్ణయ్య, టిడిపి ఆంజనేయులు, జితేందర్ గౌడ్, శెట్టి సార్, కళాశాల ఉపాధ్యాయులు, ప్రశాంత్ సంజీవ నాయుడు,ముస్తఫా, కామాక్షి, కరుణిందర్, మల్లికార్జున, భరత్, యూత్ సభ్యులందరూ మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

***ఆధునిక యుగ ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకనందుడు***

***ప్రధానోపాధ్యాయులు యం.శ్రీనివాస్ రెడ్డి***

**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** స్వామివివేకానంద జయంతినీ పురస్కరించుకొని మక్తల్ మండలం పరిధిలోని దండు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మరియు పాఠశాల ఎస్ఎంసి కమిటీ, గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువత బహూకరించిన నోట్ పుస్తకం,మరియు పెన్నులను గ్రామంలో చదువుకుంటున్న దాదాపు 150 విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అందించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. స్వామి వివేకానంద యువతను జాగృతపరిచిన తీరు అమోఘం అని అందుకే ఆ మహనీయుడి జన్మదినం జనవరి 12 ను భారత ప్రభుత్వం 1984లో ‘జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించి మనం 1985 నుంచి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినత్సవంగా జరుపుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ యువత, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, విద్యార్థిని– విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# యువత పుస్తకాలు చదవడానికి ఎక్కువ సమయం కేటాయించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ :** 4.5 లక్షలతో ప్రైమరీ స్కూల్ లో ఓ అదనపు గది లో పల్లె దవాఖాన మరియు లైబ్రెరీ నీ సర్పంచ్ కల్పన కృష్ణ చేతుల మీదుగా మక్తల్ శాసన సభ్యులు శ్రీహరి మరియు జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష సమక్షంలో శు క్రవారం ఉదయం మక్తల్ మండల పరిధిలోని పంచదేవ్ పహాడ్ గ్రామ పంచాయ తీలోని లైబ్రెరీ నీ రిబెన్ కట్ చేసి ప్రారంభించారు. పల్లె దవాఖా నను జిల్లా కలెక్టర్ రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించరు. కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని గ్రామపంచాయతీలో లైబ్రరీనీ ప్రారంభించడం చాలా హర్షణీయమన్నరు. గ్రామ యువకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకో వాలని సూచించారు. యువత ఎక్కువ సమయం ఫోన్ లలో కేటాయించ కుండా పుస్తకాలు చదవడనికి సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఎంపీడీఓ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి : అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**ఉండవెల్లి మేజర్ న్యూస్ :** పుల్లూరు గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భం గా అల్లంపూర్ ఎమ్మెల్యే విజ యుడు వివేకానంద విగ్రహాన్నికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే విజయు డు మాట్లాడుతూ, స్వామి వివేకానంద ప్రపంచానికి నిజం కావడానికి తనకు తానుగా నిజాయితీగా ఉండటమే కీలకమని నమ్మాడు. ఇతరులతో సరిపోలడం కోసం తమ విలువలను రాజీ పడవద్దని, ప్రామాణికంగా ఉండాలని ప్రజలను ప్రోత్సహించాడు. తనకు తానుగా నిజాయితీగా ఉండడం ద్వారా ప్రపంచాన్ని సానుకూలంగా ప్రభావితం చేయగలడని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గజేంద్ర రెడ్డి, పుల్లూరు సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి, వివేకానంద యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

## - నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ %=ఖ్రూఞా% నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య వైద్యానికి ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తను కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. భాషా పండితుల సమస్యల పరిష్కారానికై తమ వంతు కృషి చేయాలని రూప్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ సూచించగా అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, అదేవిధంగా జిల్లా బాధ్యులు మండల బాధ్యులు ,హిందీ మరియు తెలుగు భాషా ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, తగిలి శ్రీనివాసులు, గౌస్ పాషా, రాజు నాయక్, షాకీర్, కురుమూర్తి, కిషోర్ కుమార్, మహిళా ఉపాధ్యాయులు శారద, శ్రీవిద్య, రాధాదేవి, అరుణ, సుజాత, అరుణ మొదలైన పండిత పరిషత్ సభ్యులు పాల్గోన్నారు.

# మక్తల్‌లో కలెక్టర్ సుడిగాలి పర్యటన..







**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరగతుల ఏర్పాటుకై ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని అదనపు గదులలో ఏర్పాటు చేయాలని మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు తెలిపారు. మక్తల్ పట్టణనికి ఇదివరకే డిగ్రీ కళాశాల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని వాటిని 2023-24 సం, గాను అడ్మిషన్లు జరిగాయని మక్తల్ పట్టణంలో స్థలం లేక నారాయణపేట డిగ్రీ కళాశాలలు తరగతులు హాజరు కావాలని విద్యార్థులకు ఆదేశించడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. 2024-25 అకడమిక్ ఇక్కడే విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా చూడాలన్నారు. కూరగాయల వ్యాపారస్తులకు మరియు మటన్ విక్రయ దారులవల్లా విద్యార్థులకు ఇబ్బందులు కల్గుతోన్నదున కళాశాల ప్రహరీ గోడల వెంబడి షాపింగ్ కాంప్లెక్స్‌కు నిర్మించాలని మైదానంలో కూడా వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా వచ్చే రెంట్‌తో కళాశాల వివిధ అభివృద్ధి పనులకు వాడుకోవచ్చని శాసన సభ్యులు కోరారు. అలాగే ఇటీవల పట్టణ సమీపంలో ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అట్టి ప్రదేశము పట్టణానికి దూరం రోగుల రాకపోకలకు ఇబ్బంది అవుతున్నందున ఆస్పత్రి విశాలంగా ఉన్నందున ఆసుపత్రిలోనే భవనాలను నిర్మించి వైద్యసేవలు అందించే విధంగా చూడాలన్నారు. అనంతరం యంపిడిఓ కార్యాలయ అవర్ణలో మండల సమైఖ్య భవనంలో నారాయణపేట అదనపు జూనియర్ సివిల్ కోర్టును మక్తల్ కు మర్చాడం జరగుతుందని ఏ కారణాల చేతనో మండల మహిళ సమైఖ్య కేటాయించారని .సివిల్ కోర్టు మంజూరు ఉన్నందున భవనాన్ని కోర్టుకు ఇవ్వమన్ని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి నివేదికను పంపడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్పర్సన్ పావని ,మక్తల్ తహసిల్దార్ సువర్ణరాజ్ ,ఎంపీడీవో మక్తల్ మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

# గోపన్‌పల్లిలో విజయవంతంగా ఉచిత మెడికల్ క్యాంపు

## - ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు - ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి







**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం గోపాన్ పల్లి గ్రామంలో న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్. సురేందర్ రెడ్డి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సందర్భంగా ప్రముఖ వైద్యులతో గ్రామంలో శుక్రవారం.నాడు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకద్ర నియోకవర్గ ఎమ్మెల్యే జీఎం అర్ మధుసూదన్ రెడ్డి హాజిరై స్థానిక నాయకులతో కలసి సందర్శించి, ఉచితంగా మెడికల్ క్యాంప్ ను.రిబాన్ కట్టింగ్ చేసి ప్రారంభించారు.అటునుండి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించారు అనంతరం. సురేందర్ రెడ్డి గారిని వారి కుటుంబ సభ్యులను అభినందించరు . అటు నుండి. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించరు అనంతరం వారు మాట్లాడుతూ. ప్రజలకు సేవ చేయడం చాలా మంచిదని ప్రతి ఒక్కరు కూడా సేవ భావంతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మరియు గోపన్ పల్లి ,మండల కాంగ్రెస్ నాయకులు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంబాబు, కుమ్మరి బుచ్చన్న, మఠం సురేష్ స్వామి,శ్రీనివాస్ జ్ఞానేశ్వర్ రాంబాబు లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులకు ఆదర్శంగా నిలిచిన స్వామి వివేకనంద : జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద భారతీయు లందరికి ఆదర్శంగా నిలిచాడని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రం లో స్వామి వివేకానంద జయంతి వేడుకల ను హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహం కు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో సాహెూసపేతంగా ఉండాలని తెలిపారు. నా సొంతం అనే భావన కాకుండా మనం అనే కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల కోసం మంచి చేయాలనే లక్ష్యము చేసుకొని మార్గదర్శకులుగా ముందుకు సాగాలని చెప్పారు. నేటి యువతే భావి భారత సంపదగా ఉండాలనే నేడు నేషనల్ యూత్ డేగా వేడుకలు జరుపుకోవడం అభినందనీమని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులకు దిశ, దశ నిర్దేశం చేసిన స్వామి వివేకానంద చిరస్మరణీయునిగా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతదేశ అభివృద్ధికి యువతీ, యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా పరిషత్తు చైర్మన్ ఆర్ లోక్ నాథ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సంచిత గాంగ్వర్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,డాక్టర్ చెల్మా రెడ్డి ఉమ్మడి జిల్లా హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్, వనపర్తి జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, మహిళ విభాగం కన్వీనర్ మమత కార్యకర్తలు నంద, హర్ష, వినయ్ తదితరులు పాల్గొన్నారు.